క్లుప్తంగా

నిబంధనల ప్రకారం క్రీడలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సాయిబాబు

పెదపూడి: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో నిర్వహించే క్రీడలను నిబంధనల ప్రకారం చేపట్టాలని ఎంపీడీఓ వీవీ సాయిబాబు వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వలంటీర్లు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర ఆరు విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో ఉత్తమ మండల జట్టును ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి, పీడీ గిరి, పీఈటీలు పాల్గొన్నారు.

కృష్ణునిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్



కృష్ణునిపాలెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి

గోకవరం: కృష్ణునిపాలెం గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సచివాలయంలో సంక్షేమ పథకాలు లబ్ధిని తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, రౌతు జోగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, అంబటి ప్రసన్న, తోలేటి రాంప్రసాద్, కర్రి శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి పూజలు

మధురపూడి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిమిత్తం సిద్ధం చేసిన రథానికి బుధవారం కోరుకొండలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావాలని, కేంద్రంలో అధికారాన్ని కల్పించాలని స్వామివారిని నాయకులు వేడుకున్నారు. తొలుత కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ నివాసంలో ఆ పార్టీ నాయకులంతా సమావేశమయ్యారు. పార్టీ విజయానికి ఐక్యంగా సాగాలని తీర్మానించారు. నాయకులు గరగ శ్రీధర్, కర్రి గణేష్, పాకా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమైక్యతకు కార్తిక సమారాధనలు దోహదం



కార్తిక వనసమారాధనలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరావు

రంగంపేట: సమాజ సమైక్యతకు కార్తిక సమారాధనలు ఎంతో దోహదం చేస్తాయని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురంలో ఎంపీపీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పి.గంగరాజు ఆధ్వర్యంలో బుధవారం కార్తిక వన సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కె.శ్రీనివాసరావు మాట్లాడారు విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ సాధించేందుకు ఇప్పటినుంచే కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎం.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు సీహెచ్ సత్యనారాయణ, దొర, కె.శ్రీనివాస్, ఎం.చిన్న అప్పారావు, సీఆర్‌టీఎం వై.దుర్గారావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

రాజానగరం: ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని, తద్వారా సుఖమయ జీవనం గడపవచ్చని సత్యసాయి సేవా సంస్థల జిల్లా విభాగ సమన్వయకర్త మేడూరి సాయినిహారిక అన్నారు. పాలచర్లలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సత్యసాయి 98వ జయంతిని నిర్వహించారు. సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, అష్టోత్తర పూజ, హనుమాన్ చాలీసా పఠనం, నామ సంకీర్తన చేశారు. కార్యక్రమంలో సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం జాంపేట ప్రాంతంలో మద్యం విక్రయిస్తున్న గుత్తి వీరభద్రరావును బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ నార్త్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ తెలిపారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా
- నియోజకవర్గంలో 75 శిబిరాలు, 41,947 మందికి వైద్య సేవలు



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన రోగులకు పరీక్షలు (ఫైల్)

మధురపూడి: ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రభుత్వం నిజం చేస్తోంది.. అందరికీ మెరుగైన వైద్యాన్ని దరిచేర్చుతోంది.. ఇందులో భాగంగా ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ఇంటికే వైద్య సేవలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చింది.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్యం చేరువ చేసింది. దీంతో దీర్ఘకాలిక రోగులు, అవ్వా తాతలకు ఉచిత సేవలందించారు. మారుమూల, శివారు ప్రాంతాల్లో సైతం వైద్య శిబిరాలు నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో మొత్తం 75 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించారు. ఇందులో 41,947 మంది రోగులు సేవలు పొందారు. మొత్తం పురుషులు 20,283, మహిళలు 21,664 మంది ఉన్నారు. దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న, తీవ్ర అనారోగ్యాలతో ఉన్న 1,135 మందికి ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సేవలందాయి. సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ నెల 3వ తేదీ వరకూ జరిగింది. ప్రతి సచివాలయ పరిధిలో జరిగిన వైద్య శిబిరాలకు పెద్ద సంఖ్యలో రోగులు వచ్చారు. పెద్ద గ్రామాల్లోని రెండు సచివాలయాల పరిధిలోనూ సేవలను అందించారు. ప్రతి శిబిరంలో ముగ్గురు ప్రత్యేక వైద్య నిపుణులు, ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు ఉన్నారు.

నయనం ప్రదానం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిబిరాలకు కంటి సమస్యతో బాధపడుతున్న వారు అధికంగా వచ్చారు. రాజానగరం నియోజకవర్గంలో శిబిరాలకు 6,533 మంది కంటి సమస్యలతో రోగులు వచ్చారు. ఇందులో రాజానగరం మండలానికి చెందిన 2,864 మంది ఉన్నారు. వీరందరికీ పరీక్షల అనంతరం మందులు, అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అలాగే శస్త్రచికిత్సలు కూడా చేయించారు.

ప్రజలకు మేలు



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా శివారు ప్రాంతాలకూ వైద్య సేవలు అందాయి. ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కోరుకొండ మండలంలో మారుమూల ప్రాంతాలైన బొల్లెద్దుపాలెం, కణుపూరు, గాదరాడ, కోటికేశవరం, గాడాల గ్రామాల్లో జరిగిన శిబిరాలకు అత్యధికంగా రోగులు వచ్చారు.

– పీఎస్ నరేష్‌కుమార్, ఎంపీడీఓ, కోరుకొండ

ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యతో పాటు, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రారంభించిన సేవలు, జగనన్న ఆరోగ్య సురక్ష వరకూ నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరికి, అందులోనూ అవ్వా తాతలు, దివ్యాంగులకు ఉపయోగపడింది. అన్ని తరాలకు జగనన్న స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.

– కంటే వినయ్‌తేజ, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల ప్రారంభం



కోటపాడులో విశేష పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు

రంగంపేట: భగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని కోటపాడులోని సత్యసాయి సేవాసదన్‌లో గణపతి, షిరిడీసాయి, సత్యసాయి, ప్రేమసాయిల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, రక్షాబంధనం, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, దీపారాధన, మండపారాధన, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం విగ్రహాల ప్రతిష్ఠ, అన్నదానం, వస్త్రదానం జరుగుతుందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ అమర్‌నాథ్ తెలిపారు. కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు కందర్ప రాంబాబు, సాయిరామ్, నర్ల శ్రీనివాస్, సుంకర అప్పారావు, ముత్యం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- వెదుళ్లపల్లిలో గడప గడపకూ..



రాజానగరంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న జక్కంపూడి గణేష్



వెదుళ్లపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేసిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. బుధవారం వెదుళ్లపల్లెల్ల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఎమ్మెల్యే రాజా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికే పింఛన్లు, ఇతర పథకాలు చేరుతున్నాయని అన్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేసి, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు భరోసా కల్పించారని ఎమ్మెల్యే అన్నారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ సభ్యురాలు చల్లమళ్ల వెంకటలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబు, ఎంపీటీసీ నూతంగి ధనలక్ష్మికుమారి, నాయకులు చల్లమళ్ల సుజీరాజు, తన్నీరు త్రిమూర్తులు, కవల కృష్ణమూర్తి, అంబటి రాజు, మద్దాల కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

రాజానగరం: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు వైఎస్సార్ సీపీ పెద్దపీట వేస్తుందని పార్టీ ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నారు. బుధవారం రాజానగరంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ఆయన వివరించారు. ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలిపారు. రాజానగరంలో రూ. 14.38 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామంలో కోతుల సమస్యను స్థానికులు వివరించగా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోలపాటి వెంకన్న, సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉపసర్పంచ్ కొల్లి వీర్రాజు, నాయకులు ఆకుల శ్రీను, ప్రగడ చక్రీ, సంగీత ప్రసాద్, పిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

- వైఎస్సార్ సీపీ మండల కో కన్వీనర్ శ్రీహరిబాబు
- నాణ్యతా ప్రమాణాలతోనే రోడ్డు పనులు



కరుటూరి శ్రీహరిబాబు

సీతానగరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఆరోపణలకు దిగుతున్నాయని పార్టీ మండల కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు– సీతానగరం నాలుగు లైన్ల రోడ్డు పనులు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. రోడ్డు నాణ్యత విషయంలో టీడీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ జరగని విధంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రజల్లో గుర్తింపు పొందుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు కాతేరు– సీతానగరం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని, దొరికిన మేరకు దోచుకోవడం అనే నినాదంతోనే పని చేశాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే రాజా కృషితో సుమారు రూ.105 కోట్లతో పూర్తి నాణ్యతగా రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. ఇది ఓర్వలేని కొంతమంది టీడీపీ నాయకులు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణం విషయంలో ఎమ్మెల్యే రాజా నిరంతరం సంబంధిత అధికారులు, కాంట్రాక్టులతో సంప్రదింపులు జరిపి నాణ్యతను పరిశీలిస్తున్నారన్నారు. ఇంజినీరింగ్ శాఖాధికారుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు తమ ధోరణి మార్చుకుని మాట్లాడాలని, రోడ్డు నిర్మాణానికి ఆటంకం కలిగించవద్దని శ్రీహరిబాబు హితవుపలికారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

రంగంపేట: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు గ్రామాల్లో అమలుపరచడానికి, క్రీడలను అభివృద్ధి చేయడానికి వ్యాయామ ఉపాధ్యాయులు, వలంటీర్లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, ఎంఈఓ కె.శ్రీనివాసరావు, హెచ్‌ఎం వి.పార్థసారథి, మండల పరిషత్ పరిపాలనాధికారి వెంకటేశ్వరరావు, బాపిరాజు, శైల పాల్గొన్నారు.

తెలుగు మహాసభలకు శారదా పీఠాధిపతి



స్వామీజీకి ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు

రాజానగరం: గైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జనవరి 5 నుంచి మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి హాజరు కానున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, తాను కలసి వెళ్లి స్వామీజీని ఆహ్వానించామని చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు) తెలిపారు. జనవరి 5న ఉదయం 9 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్వామీజీ పాల్గొంటారన్నారు.

చండీ యాగం ప్రారంభం

మధురపూడి: కోరుకొండ మండలం గాదరాడ ఓం శివశక్తి పీఠంలో బుధవారం మహాచండీ యాగం ప్రారంభమైంది. లోక కల్యాణార్థం ధర్మకర్త బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో యాగం నిర్వహిస్తున్నారు. బుధవారం నుంచి ఈ నెల 27వ తేదీ వరకూ ఆరు రోజుల పాటు ఈ యాగం జరగనుంది.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



పాలమూరులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



జి.మామిడాడలో సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తులసి



దొంతమూరులో సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

రంగంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న అన్నారు. మండలంలోని జి.దొంతమూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోలి రమణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొల్లాటి ఇజ్రాయిల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి

బిక్కవోలు: జగనన్న పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ అన్నారు. బుధవారం మండలంలోని మెళ్లూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలోని సర్పంచ్ పెద్దిరెడ్డి సత్య సాయిరాం, ఉపసర్పంచ్ కొమ్మన ఆనంద్‌రావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

పెదపూడి: రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని ఎంపీపీ కేతా తులసి అన్నారు. జి.మామిడాడ సచివాలయం–3లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లంక మున్ని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి వెంకటపద్మావతి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, నోడల్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అనపర్తి: అన్ని వర్గాల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండలంలోని పాలమూరు గ్రామ సచివాలయం–2 పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి సీఎం జగన్ చిరునామాగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా, సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావరలక్ష్మి, సర్పంచ్ గుడాల ధనలక్ష్మి, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి పాల్గొన్నారు.

దాళ్వాకు సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

అనపర్తి: వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దాళ్వాకు సాగునీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రైతు భరోసా కేంద్రం–5 ప్రాంగణంలో దాళ్వా సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి ఎకరాకు సాగునీరందించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారన్నారు. డిసెంబరు మొదటి వారంలోగా దాళ్వా ఆకుమడులు, నెలాఖరులోగా నాట్లు, వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు కోతలు పూర్తయ్యేలా రైతులు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ డీవీ కృష్ణ, ఏఓ సురేష్ కుమార్, ల్యాబ్ ఏఓ వాణి పాల్గొన్నారు.

మబ్బులు... గుబులు



పొలాల నుంచి ధాన్యం రవాణాకు ఏర్పాట్లు చేస్తున్న రైతులు

రాజానగరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆకాశమంతా కారు మబ్బులు కమ్మేసి, అప్పుడప్పుడు జల్లులు పడుతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఖరీఫ్‌లో వరి పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు రైతులను కలవరపెడుతుంటాయి. ఈ సీజన్‌లో అటువంటి బెడద లేకుండానే నియోజకవర్గంలో రైతులు చాలావరకూ వరి కోతలు పూర్తి చేశారు. రాజానగరం మండలంలో 80 శాతం పైబడి వరి పంట కోతలు పూర్తి కాగా, కోరుకొండ, సీతానగరం మండలాలలో 40 శాతం మాత్రమే జరిగాయి. ఈ తరుణంలో ఆయా ప్రాంతాల్లో ప్రస్తుతం వరి కోతలు యంత్రాలు, కూలీల సాయంతో జరుగుతున్నాయి. అంతేకాకుండా సకాలంలో వర్షాలు పడక కొన్ని ప్రాంతాలలో వరి నాట్లు ఆలస్యమయ్యాయి. అటువంటి చోట వరి గింజలు పాలు పోసుకుని, గట్టి పడే దశలో ఉన్నాయి. ఈ సమయంలో గాలులతో కూడిన వర్షాలు పడితే కోసిన చోట ధాన్యం తడిచిపోతుంది. ఇంకా కోతకు రానిచోట వరి కంకులు నేలకొరిగి గింజ గట్టిపడకుండా పొల్లుగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకూ ఇటువంటి పరిస్థితి లేకపోయినా, తుపాను ప్రభావం మరో రెండు, మూడు రోజులుంటుందని వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికలు రైతులకు చెమటలు పట్టిస్తున్నాయి. ప్రస్తుత వాతావరణంలో మార్పుల నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రైతులకు అండగా నిలుస్తున్నారు. కోతలు జరిగిన ప్రాంతాల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనిపించి, మిల్లులకు రవాణా చేయడంలో సిబ్బంది చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అలాగే కోతలకు సిద్ధంగా ఉన్న ప్రాంతాలలో రైతులను అప్రమత్తం చేసి, రెండు, మూడు రోజులు ఆగి కోతలు చేపట్టేలా చైతన్యపరుస్తున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కంబాలచెరువు: స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డీఎస్పీ ఎస్.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ తరహా నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థులు, యువకులు అనవసర లింక్‌లను క్లిక్ చేయడం వల్ల ఎన్నో అనర్థాలు, నష్టాలు జరుగుతున్నాయన్నారు. ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దన్నారు. తమ వ్యక్తిగత, బ్యాంక్ అకౌంట్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.



విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఘనంగా గౌరమ్మ తల్లి సంబరం



ఊలపల్లిలో పెద్ద, చిన్న గౌరమ్మ అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

బిక్కవోలు: మండలంలోని ఊలపల్లి గౌరమ్మతల్లి సంబరం బుధవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని సంబరంలో పాల్గొన్నారు. భక్తుల కోసం అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం పెద్దగౌరమ్మ, చిన్న గౌరమ్మ తల్లులను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి మొక్కుబడులు సమర్పించుకున్నారు. అమ్మవారి ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ, భారీ సెట్టింగ్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. జెడ్పీటీసీ సభ్యురాలు రొంగల పద్మావతి, సర్పంచ్ బండారు రమ్య అమ్మవారి దర్శించుకున్నారు.

కార్యక్రమంలో రొంగల ప్రీరాజు, పోతల వీరబాబు, యడ్ల వెంకట రమేష్, యాళ్ళ మురళీ సింహాచలం, కిల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ సెట్టింగ్